


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం | 7 | మార్చి | 2026 | పేజీలు: 13


# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేద్దాం





కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం..

ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి..

అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి ప్రధాన లక్ష్యం..

జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా జరుపుకుందాం

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్..

*రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో 99 రోజులపాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగము ప్రజా ప్రతినిధులు ప్రజలు, అందరం కలిసి విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.*

**కరీంనగర్ బ్యూరో, మార్చి 6( ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో 99 రోజులపాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగము ప్రజా ప్రతినిధులు ప్రజలు, అందరం కలిసి విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో తీసుకెళ్లి అగ్ర భాగాన నిలుపుతామని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని మరోవైపు అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని తెలిపారు. రెండున్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం

## ప్రజలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**విశ్వాసం నమ్మకానికి కేరాఫ్ రేవంత్ రెడ్డి సర్కార్..**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు అందించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలకు నమ్మకాన్ని విశ్వాసాన్ని కల్పించడంలో ప్రభుత్వం సక్సెస్ సాధిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరాటంకం గా కొనసాగిస్తున్నారని తెలిపారు.

2



## మిషన్‌మోడ్‌లో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

పకడ్బందీగా చేపడతాం.

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..

2

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేద్దాం



**మొదటి పేజీ తరువాయి...**

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు ,ఎమ్మెల్యేలు పెద్దపెల్లి ఎంపీ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు సిపి, ఎస్పీలు అడిషనల్ కలెక్టర్లు అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి కి సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 99 రోజులపాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాలు పట్టణాల్లో ప్రధాన సమస్యలన పరిష్కారం.. రెండున్నర సంవత్సరాల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశంలోనే మహత్తరమైన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే తెలంగాణ మోడల్ అభివృద్ధిలో నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు బడ్జెట్ కేటాయించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని పేర్కొన్నారు. అత్యధికంగా పంట పండించడంలోనూ అత్యధికంగా ధాన్యాన్ని సేకరించడం లో తెలంగాణ ప్రభుత్వానికి సాటి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇరిగేషన్ తోపాటు విద్యుత్ రంగంలోనూ మంచి ఫలితాలు ప్రభుత్వం సాధిస్తుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందుండి 99 రోజుల పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్లు ముందుండి నడిపించాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సన్నాహక సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు సమష్టిగా సఫలీకృతంగా ఈ కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా ఉంటూ 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి చేద్దామన్నారు. తద్వారా కరీంనగర్ జిల్లాను అగ్ర భాగాన నిలుపుదామని పేర్కొన్నారు.

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను రాజకీయాలకతీతంగా విజయవంతం చేయాలి.. మంత్రి పొన్నం ప్రభాకర్..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాజకీయాల కతీతంగా అందరూ కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు యంత్రాంగం ముందుండి విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఎటువంటి గ్యాప్స్ లేకుండా ఈ ప్రణాళిక ను సమర్థవంతంగా నిర్వహించేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో శిథిలావస్థలో ఉన్న టీవీలు కంప్యూటర్లు ఇతర వస్తువులను ఈ వేస్ట్ విధానం ద్వారా సేకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒక బృహత్తరమైన ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని ప్రజలందరూ పెద్ద బాధ్యతగా తీసుకొని సక్సెస్ చేయాలని పేర్కొన్నారు. ఇందులో వార్డు మెంబరు నుంచి సర్పంచులు, కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు మేయర్లు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. రహదారి భద్రత కింద ప్రత్యేకంగా ఇందులో భాగంగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సురక్షితంగా చేరుకోండి అనే నినాదంతో ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు హోంశాఖ రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణల లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మహత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రహ వీర్ పేరిట తగిన ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.సన్నాక సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎంపీ ,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఆయా జిల్లాల కలెక్టర్లు, సిపి ఎస్పీలు అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ మోడ్‌లో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం..

### పకడ్బందీగా చేపడతాం. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..

**కరీంనగర్ బ్యూరో, మార్చి 6 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లాలో మిషన్ మోడ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 99 రోజులపాటు చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను వివరించారు ఈ కార్యక్రమం. మార్చి 6న ప్రారంభమై జూన్ 12 వరకు కొనసాగుతుందన్నారు. ఐదు స్థాయిలో ఈ కార్యక్రమం కన్నుల పండుగల సాగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో ఏప్రిల్ 16న మండల స్థాయిలో, మే 2 న నియోజకవర్గస్థాయిలో జిల్లాస్థాయిలో మే 22న రాష్ట్రస్థాయిలో జూన్ 2న కార్యక్రమం సాగుతుందన్నారు.

99 రోజుల కార్యక్రమం లో భాగంగా 10 థీమ్స్ తో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారం ఆరోగ్యము సురక్షితంగా చేరండి సంక్షేమము పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్ కు నో రైతులు వ్యవసాయం విద్యా యువత మరియు క్రీడలు మహిళలు పర్యావరణం సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ముందుండి విజయవంతంగా చేపడుతుందని తెలిపారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.





# ప్రజలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..

### విశ్వాసం నమ్మకానికి కేరాఫ్ రేవంత్ రెడ్డి సర్కార్.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు అందించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలకు నమ్మకాన్ని విశ్వాసాన్ని కల్పించడంలో ప్రభుత్వం సక్సెస్ సాధిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరాటంకం గా కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజల మెప్పు పొందుతున్నదని చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపడుతున్నదని ఇందులో అందరూ పాల్గొనాలని కోరారు. రెండున్నర సంవత్సరాల కాలంలోనే ప్రభుత్వ అనేక విజయాల సొంతం చేసుకున్నదని పేర్కొన్నారు. విద్యా విధానంలో వి నూతన మార్పులు సంక్షేమ రంగంలో సత్ఫలితాలు సాధించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. 99 రోజులపాటు ప్రజల వద్దకే పాలన చేపట్టడం వల్ల ప్రజలకు నమ్మకము విశ్వాసము భరోసా మరింత పెరుగుతుందని ఇందుకోసమే ప్రభుత్వం కష్టపడి పని చేస్తున్నదని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ కానుక

### గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



**ముస్తాబాద్, మార్చ్ 6 ( ప్రజా జ్యోతి ):**

పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా చిరుకానుకగా ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జెడ్పీ హైస్కూల్‌లలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఈ ప్యాడ్లు, పెన్నులు ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కేటీఆర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆత్మవిశ్వాసంతో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ జడ్పీ జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, వార్డు మెంబర్లు పద్మ-వెంకటేష్, గౌండయ్య, రవీందర్, శివకేశవ ఆలయ చైర్మన్ శెరయ్య, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ అన్వర్, మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, మండల అధ్యక్షుడు ఎండీ నవాజ్, పార్టీ నాయకులు కోడే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మీడిదొడ్డి యాదగిరి, యువ నాయకులు గుణశేఖర్, వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు. ముస్తాబాద్ మండలంలో పదో తరగతి చదువుతున్న మొత్తం 486 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# శివగాలపల్లి అంగన్వాడీ కేంద్రంలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

### గర్భిణులు, బాలింతల సంక్షేమమే లక్ష్యం
### సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్



**కోనరావుపేట:మార్చి. 06(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక నూతన కమిటీని 11 సభ్యులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ అధ్యక్షత వహించి, కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్రంలో పౌష్టికాహార పంపిణీ, గర్భిణుల మరియు చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, అలాగే అంగన్వాడీలో అమలు చేస్తున్న పథకాలపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని ఆయన సూచించారు. ఈ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ, శివంగలపల్లి గ్రామంలోని ప్రతి బిడ్డకు, ప్రతి గర్భిణికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. కేంద్రాల నిర్వహణలో పారదర్శకతను పెంచడానికి ఈ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందని వెల్లడించారు.

ఈ సమావేశంలో సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్, పంచాయతీ కార్యదర్శి మజిత్ సయ్యద్,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పుట్ట రేణుకా, గ్రామ కమిటీ సభ్యులు, అలాగే గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తామని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# అంతర్గాం మండలం నూకంబికా అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు

**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 6**

రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ అంతర్గాం మండలంలోని శ్రీ శ్రీ శ్రీ నూకంబికా అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. శంకష్ట షాదుర్ధశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ ఆలయంలో భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ప్రాంత ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి భక్తులతో ముచ్చటించారు.





అలాగే త్వరలో నిర్వహించనున్న శ్రీ నూకంబికా అమ్మవారి జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు మరియు సంబంధిత అధికారులకు సూచించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున శుభ్రత, తాగునీరు, భద్రత వంటి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించి పోటీలో ఉండాలి

### పద్మశాలి సంఘం నేత దండే రాజయ్య

**చొప్పదండి, మార్చి 6(ప్రజాజ్యోతి):**

చొప్పదండి పద్మశాలి కుల సంక్షేమ సంఘానికి బకాయి పడ్డవారు బకాయిలు చెల్లించి సంఘం ఎన్నికల్లో పాల్గొనాలని అధ్యక్షుడు దండే రాజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సంఘానికి రూ .1,65,000 బకాయిలు రావాల్సి ఉన్నదని తెలిపారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఏ పదవికి పోటీలో ఉన్నా బకాయిలు చెల్లిస్తేనే అర్హత ఉంటుందని పేర్కొన్నారు. మార్కండేయ గుడి పాలకవర్గం ఎన్నికలు కూడా నిర్వహించాలని, గత 23 సంవత్సరాలుగా ప్రస్తుత కమిటీ కొనసాగుతున్నదని చెప్పారు. ఈసారి పద్మశాలి యువజన సంఘం కార్యవర్గ ఎన్నికలు కూడా జరుగుతాయని, ఓటు హక్కు లేని వారు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.

# లింగన్నపేటలో రోడ్డుపై కూలిన భారీ వృక్షం

**గంభీరావుపేట మార్చ్ 6 (ప్రజా జ్యోతి);**



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ సమీపంలో శుక్రవారం రోజున సిద్దిపేట–కామారెడ్డి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఒక భారీ వృక్షం ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో రహదారిపై వాహనాలేవీ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం తప్పడంతో వాహనదారులుఊపిరి పీల్చుకున్నారని స్థానికులు తెలిపారు. కొందరు వ్యక్తులు చెట్టు మొదలు నిప్పు పెట్టడంతో కాలుతో వచ్చి చెట్టు రోడ్డుకు అడ్డంగా పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, సమాచారం అందుకున్న ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి క్రేన్ సహాయంతో చెట్టును రోడ్డు పక్కకుతొలగించివాహనాలకు అంతరాయం లేకుండా పునరుద్ధరించారు.

# చాకుంట ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం

### ఇద్దరి యువకుల దుర్మరణం

చొప్పదండి, మార్చి 6 ( ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం చాకుంట ఎక్స్ రోడ్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ సాయి కిరణ్ (24), చిలుక ప్రదీప్ కుమార్ (24) ద్విచక్ర వాహనంపై చాకుంటకు పెళ్ళికి వెళుతున్నారు. కరీంనగర్ వైపు నుంచి ధర్మారం వైపు వెళ్తున్న టిప్పర్ వాహనం వెనుక నుంచి అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. టిప్పర్ డ్రైవర్ ధర్మారం మండలం మల్లాపూర్ కు చెందిన ప్రవీణ్ గా గుర్తించారు. అంది వచ్చిన కొడుకులు అకాల మరణం పాలవటంతో మృతుల తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. మృతుడు ప్రదీప్ తండ్రి చిలుక రాజేశం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







## దుమాల అక్క పెల్లి బుగ్గ తండ మీదుగా బస్సు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట మార్చు 6( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమల ,అక్క పెల్లి, బుగ్గ రాజేశ్వర్ తండా మీదుగా మరిమడ్లకు నూతనంగా శుక్రవారం బస్సు ప్రారంభించారు. ప్రతిరోజు సిరిసిల్ల ఆర్టీసీ డిపో నుండి ఉదయము 6 గంటలకు బయలుదేరుతుంది మరిమడ్లకు ఉదయము ఎనిమిది గంటల వరకు చేరుకుంటుందని అక్కడి నుంచి మళ్లీ తిరుగు ప్రయాణంలో సిరిసిల్ల పాత బస్టాండ్ సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు చేరుకుంటుందని దుమల, అక్క పెల్లి ,రాజేశ్వర్ తండా మీదుగా మరిమడ్ల చేరుకుంటుంది .తిరిగి రాత్రి డిపోకు వెళ్తుందని ఆర్టీసీ డిపో ఎస్టిఐ వర్షానాయక్ తెలిపారు. అక్క పెల్లి దుమాల బుగ్గ రాజేశ్వర్ తండాకు బస్సు రావడం పలువురు గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు

## ఎల్లారెడ్డిపేట సిఐగా వెంకటేష్

నూతన బాధ్యతలు స్వీకరణ

ఎల్లారెడ్డిపేట మార్చి 6( ప్రజా జ్యోతి )



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓదెల వెంకటేష్ ను ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో సిఐగా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్, హైదరాబాద్ డిఐజి కి రిపోర్ట్ చేశారు.

## అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికహారం అందించాలి

గంభీరావుపేట మార్చి 6 (ప్రజా జ్యోతి):

గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ సూచించారు. మండల కేంద్రంలోని నాలుగు అంగన్ వాడి సెంటర్లను పర్యవేక్షించారు. అంగన్ వాడి కేంద్రాలలోని వంటగదిలను పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్ వాడి కేంద్రాలను గర్భిణీలు బాలింతలు పిల్లలు వినియోగించుకోవాలన్నారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని, టీచర్లు సమయపాలన పాటించాలని,సెంటర్లలో ఏమన్నా సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, శ్రావణి, రాధ, శోభారాణి ఆయాలు పాల్గొన్నారు.



# చొప్పదండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు దక్కుతుంది

కాంగ్రెస్ నేతలు

గంగాధర మార్చ్ 06: (ప్రజా జ్యోతి)



మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చొప్పదండి నియోజకవర్గంలో చిచ్చు పెట్టడానికి వస్తున్నాడని, కేటీఆర్, హరీష్ రావు రాష్ట్రంలో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చిల్లర రాజకీయాలు చేయడంలో నంబర్ వన్ అని, తను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు హితవు పలికారు. గంగాధర మండలం మధురానగర్ లోని ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్, హరీష్ రావు నియోజకవర్గాల్లోని కొండపోచమ్మ, మల్లన్న సాగర్ రిజర్వాయర్ల కోసం చొప్పదండి నియోజకవర్గం రైతులను బలి చేశారని, ఇక్కడి రైతుల భూములను లాక్కొని మోసం చేశారని గుర్తు చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చొప్పదండి నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. చొప్పదండి నియోజకవర్గానికి ఏం ఒరగబెట్టారో హరీష్ రావు చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న వరద కాలువ ఓటీలు, నారాయణపూర్ రిజర్వాయర్, ఎడమ కాలువలను పూర్తి చేయలేదన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కేటాయించకుండా ఏ మొహం పెట్టుకొని నియోజకవర్గానికి వస్తున్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలకు కేటాయించిన నిధుల్లో కనీసం 10% నిధులను కూడా చొప్పదండి నియోజకవర్గానికి కేటాయించలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చొప్పదండి నియోజకవర్గం లో అభివృద్ధి శరవేగంగా దూసుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఓటీల నిర్మాణాన్ని ప్రారంభించి, పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తున్న ఘనత చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దక్కుతుందన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు పరిహారం అందజేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ. 23.50 కోట్లు మంజూరు చేయించారని, రానున్న రోజుల్లో మరో 20 కోట్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,పురుమల్ల మనోహర్, జవ్వాజి హరీష్, వన్నెల రమణారెడ్డి, చిలువేరి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు పోత్తూరి మహేష్, బొమ్మరివేని తిరుపతి, బోయిని ఎల్లేష్,బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, నిజాపురం చందు,గంగాధర సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్,మునిగల రాజేందర్,సువిన్ యాదవ్,మ్యాక వినోద్,వంగల శ్రీనివాస్,మనిష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు ప్రతిష్టాత్మకం కోర్టు భవన నిర్మాణం

**నేడు(శనివారం) శంకుస్థాపన కార్యక్రమం**

**అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చ్ 6 (ప్రజాజ్యోతి )



నూతనంగా నిర్మించ తలపెట్టిన కోర్టు భవనాల సముదాయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి మరో ఆకర్షణగా నిలవనుంది. మరో 50 సంవత్సరాల అవసరాలు తీర్చేలా అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి శనివారం ఉదయం శంకుస్థాపన జరగనుంది. పాత కోర్టు స్థానంలోనే సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో రూపుదిద్దుకోనున్న భవనంలో 12 రకాల న్యాయస్థానాలు కొలువుదీరేలా తీర్చిదిద్దనున్నారు. ఒక్కో అంతస్తు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుంది. విశాలమైన కోర్టు హాళ్లు, ప్రతి అంతస్తులు ప్రత్యేకంగా వాష్ రూమ్ లు కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు కనీసం 300 కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ నూతన భవనం నిర్మించబోతున్నారు. సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు నిర్మాణ శైలితో రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

### ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమం

న్యాయస్థాన భవన సముదాయానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేకంగా కోర్టు ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానాల్లో శంకుస్థాపనలో పాల్గొంటున్నారని వెల్లడించారు. వీరితోపాటు హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లోని న్యాయవాదులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సమావేశంలో న్యాయమూర్తులు శ్రీమతి బి పుష్పలత, శ్రీమతి రాధిక జైస్వాల్, శ్రీ పి లక్ష్మణ చారి, శ్రీ ఏ ప్రవీణ్ కుమార్, న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు



# వార్డు సభ్యులకు మహిళా సాధికారతపై అవగాహన





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 6:

పెద్దపల్లి జిల్లా మంథని ఎంపీడీవో కార్యాలయంలో వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ ఉప్పులేటి పుష్పలత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, డీసీపీయూ యూనిట్ సభ్యుడు శ్రావణ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలల సంరక్షణ, మహిళా హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధం, సఖి సేవలు వంటి అంశాలపై వార్డు సభ్యులకు వివరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నంబర్లు 1098, 181, 14567, 155326, 15100 గురించి అవగాహన కల్పించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో షబ్బీర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, క్యాడర్ ఎన్జీఓ సభ్యులు, ప్రకృతి ఎన్జీఓ కోఆర్డినేటర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 6:-

కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందాలనే ఉద్దేశంతో జిల్లాలో ఉపాధ్యాయులు చేపట్టిన చర్యల వల్ల మంచి పురోగతి సాధించామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల తనిఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ ప్రకారం ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని, పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితిగతులను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. విద్యా ప్రమాణాలు సరిగ్గా లేకున్నా అంతా బాగుందని చూపెట్టేందుకు తప్పుడు వివరాలు ఇవ్వవద్దని అన్నారు. బట్టి పద్ధతులలో కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం అందేలా పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని అన్నారు. గణితం ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని అన్నారు. పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్ధతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు నూతనంగా అందించిన కంప్యూటర్లను వినియోగించాలని, ఉన్నత తరగతి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజుకు చేరిన రైతులు, బిజెపి నాయకుల రిలే నిరాహార దీక్ష

తంగళ్ళపల్లి మార్చి 6 (ప్రజా జ్యోతి)



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సాగునీటి కాలువలను పూర్తి చేయాలని కోరుతూ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. కాలేశ్వరం ప్రాజెక్ట్ ఆర్డి3,ఎల్ఎం6,ఎల్ఎం4 కాలువల పనులను తక్షణమే పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు వేమునేని శ్రీధర్ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలువల విషయంలో హామీలకే పరిమితమైందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా ఈ సమస్యను పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ రిలే నిరాహార దీక్ష ఏడవ రోజుకు చేరుకున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఎండాకాలం దగ్గరపడుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వేమునేని శ్రీధర్ రావు,బీజేవైఎం మండల అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి,రాజు,ముఖేష్,పవన్,నర్సింగం,భాస్కర్,మహేందర్ తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పగడ్బందీగా గ్రామాలలో అమలుచేయాలి

## మండల పరిషత్‌లో అన్ని శాఖల అధికారులతో సమావేశ కార్యక్రమం

## తహసిల్దార్ మారుతి రెడ్డి

గంభీరావుపేట మార్చి 6 (ప్రజా జ్యోతి):

గంభీరావుపేట మండల కేంద్రంలోరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలనప్రగతి ప్రణాళిక, కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని శుక్రవారం రోజున తహసిల్దార్ మారుతీ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక పై మండలంలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ వైద్య అధికారుల, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, అన్ని గ్రామాల నుండి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వెల్లడించారు.

ఇట్టి సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. ఎంపీ ఓ సుధాకర్, మండల విద్యాధికారి చంటి గంగారం, సి హెచ్ ఓ రమేష్, ఏఈపిఆర్ వేణు,హౌసింగ్ ఏఈ భవ్య రావు, తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# కౌన్సిలర్లకు మాజీ ఎమ్మెల్యే సన్మానం

చొప్పదండి, మార్చి 6 (ప్రజా జ్యోతి):

ఇటీవల జరిగిన చొప్పదండి మున్సిపల్ ఎన్నికలలో బిజెపి తరపున విజయం సాధించిన కౌన్సిలర్లను మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ శుక్రవారం ఘనంగా సన్మానించారు. చిల్ల అర్చన శ్రావణ్ కుమార్, రాజన్నల రాజు, జిట్ట మంగ కుమార్ లను సన్మానించి అభినందించారు.

# జిల్లా ఆర్చరీ పోటీల్లో బంగారు పతకం

కరీంనగర్ క్రైం,మార్చి 06,ప్రజాజ్యోతి:



నగరానికి చెందిన తుమ్మ ఇషాన్ జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు.మార్చి 2న కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ పోటీల్లో అండర్-13 కాంపౌండ్ విభాగంలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు.కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తుమ్మ ప్రవీణ్ కుమార్ కుమారుడైన ఇషాన్,తన గురి తప్పని నైపుణ్యంతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి విజయం సాధించాడు.ఈ నెల 8న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు అతను ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా శుక్రవారం ఇషాన్ తల్లిదండ్రులు,కోచ్ అభిషేక్ అతడిని అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడాకారుల ప్రతిభకు వేదిక

## అంబేద్కర్ స్టేడియంలో క్రీడా పోటీలు షురూ.

**కరీంనగర్ టౌన్, మార్చి 6 (ప్రజాజ్యోతి )**

ఖేలోఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడా పోటీల్లో అర్హత సాధించి, విజేతలుగా నిలిచిన టీంలకు పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి , నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు , కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ ప్రోగ్రాంకు హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన శైలిలో క్రీడలు ఒక భాగమని, క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే కాకుండా, మానసిక సమస్యలను దూరం చేస్తాయన్నారు.ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలు క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, చెట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు, వ్యూహారచన నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన అలవాడేలా చేస్తాయన్నారు. ఛేటీ ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ క్రీడా పోటీలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు ఇదొక మంచి వేదిక అయిందన్నారు. పార్లమెంట్ పరిధిలో నిర్వహించే వివిధ క్రీడలకు మంచి రెస్పాన్స్ వచ్చిందని, అసెంబ్లీ స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచి అర్హత సాధించిన సాధించిన జట్లులకు పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంటు స్థాయిలో విజేతలుగా నిలిచే మొదటి, రెండవ స్థానం పొందిన టీం లకు ఈనెల 8 న బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్ లు బోయి-న్పల్లి ప్రవీణ్ రావు, కేపీ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ , తాటి ప్రభావతి, పెద్దపల్లి శ్రీలేఖ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుజ్జశ్రీనివాస్, ఎర్రం మహేష్, కరండ్ల మధుకర్, తణుకు సాయి కృష్ణ, శ్రవణ్, విమల్ తదితరులు పాల్గొన్నారు





# సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన పీపుల్స్ యువసేన

**ధర్మారం, మార్చి 6 (ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలో కొత్తపల్లి,బొమ్మరెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే మార్గంలో పీపుల్స్ యువసేన ఆధ్వర్యంలో శు క్రవారం సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యువసేన అధ్యక్షుడు మేకల సంజీవరావు మాట్లాడుతూ
విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలను దృష్టిలో పెట్టుకొని మోడల్ స్కూల్ బస్టాప్ వద్ద బస్సులు ఆపాలని కోరారు. దీని ద్వారా రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. బస్సులు నిలిపే విషయమై పీపుల్స్ యువసేన తరఫున కరీంనగర్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తామని చెప్పారు.అలాగే బొమ్మరెడ్డిపల్లి, కొత్తపల్లి మార్గాలను సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రహదారి మీదుగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు నిత్యం వెళ్తున్నందున భయభ్రాంతులకు గురిచేసే దిష్టి పదార్థాలు వేయకుండా సహకరించాలని యువసేన సభ్యులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్,దాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దాగేటి ఉదయ్ యాదవ్,ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం, వార్డు సభ్యుడు సదా వెంకటేష్,యువసేన ఉపాధ్యక్షుడు గాజుల తిరుపతి,జాయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్, సభ్యులు బైకని కొమురయ్య,వనం లక్ష్మణ్, అరుకుటి రాజ్‌కుమార్, గుమ్మల రాజ్‌కుమార్,మేడవేని శ్రీనివాస్,దికొండ శేఖర్ పాల్గొన్నారు.






# టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ కానుక

## 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**ముస్తాబాద్, మార్చి 6 ( ప్రజా జ్యోతి ):**

పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ తరఫున 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా చిన్న కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా బంధనకల్ జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం బంధనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆత్మవిశ్వాసంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. బంధనకల్ పాఠశాలలో చదువుతున్న మొత్తం 33 మంది పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు చిగురు నరేష్ , సొసైటీ డైరెక్టర్ కూర కీర్తన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బాలయ్య , వార్డ్ మెంబర్లు గడ్డం సురేష్, చింతల శరత్, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వెంకటయ్య, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, చిగురు నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బదనకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**ముస్తాబాద్, మార్చి 6 (ప్రజా జ్యోతి ):**

బదనకల్ గ్రామంలో కరెడ్ల కిట్టు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య , హౌసింగ్ ఏఈ మనీష్ , బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 9 న పెద్దపల్లిలో అప్రెంటిస్‌షిప్ మేళా

**పెద్దపల్లి ప్రతినిధి (ప్రజాజ్యోతి), మార్చి 6:**

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో వివిధ ట్రేడ్లు పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 9వ తేదీ సోమవారం ప్రభుత్వ ఐటీఐ పెద్దపల్లి ప్రాంగణంలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ పెద్దపల్లి ప్రిన్సిపాల్, కన్వీనర్ బి. వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు ఈ మేళా ప్రారంభం కానుందని వెల్లడించారు.

ఈ మేళాలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, టర్నర్, మెషినిస్ట్, మెకానిక్ డీజిల్, మెకానిక్ మోటార్ వెహికిల్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, కోపా () ట్రేడ్లు పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనవచ్చని చెప్పారు.మేళాకు హైదరాబాద్‌కు చెందిన ఐటీసీ లిమిటెడ్, ఎల్ అండ్ టీ, ష్నైడర్ ఎలక్ట్రిక్ తదితర ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలు హాజరై అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఆసక్తి గల అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్ వెబ్‌సైట్ ... లో నమోదు చేసుకుని బయోడేటా, ఎస్ఎస్‌సి మెమో, ఐటీఐ సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రెండు ఫోటోలు తదితర ధృవపత్రాలతో ప్రభుత్వ ఐటీఐ పెద్దపల్లిలో హాజరుకావాలని సూచించారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి. వెంకట్ రెడ్డి కోరారు.

# కరీంనగర్‌లో 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో,మార్చి 6( ప్రజాజ్యోతి )**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కరీంనగర్ నగరంలోని 66 డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా నగర పాలకవర్గం కృషి చేస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నగరంలోని 1, 2 డివిజన్ పరిధిలోని చంద్రపూర్ కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నగర మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ రూపొందించిన ప్రణాళిక ప్రకారం పారిశుధ్యంతో పాటు అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డివిజన్లలో పరిసర ప్రాంతాలు, ఖాళీ స్థలాలను శుభ్రపరచడం, వివిధ రకాల వ్యర్థాలను తొలగించడం, డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అనంతరం 1,2 డివిజన్లలో రూ.10 లక్షల నిధులతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.మొదటి పది రోజుల పాటు 66 డివిజన్ల వారీగా భారీ స్థాయిలో పారిశు





ధ్య, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మేయర్ తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నుంచి, అలాగే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు త్రాగునీటి సరఫరా మెరుగుపరుస్తామని చెప్పారు. అమృత్ 2.0 పథకం కింద రూ.147 కోట్లతో విలీన గ్రామాల డివిజన్లలో పైపులైన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అవసరమైన చోట రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

డివిజన్లలో పారిశుధ్య పనులతో పాటు డ్రైనేజీల మరమ్మతులు, అవసరమైన చోట కొత్త డ్రైనేజీలు, రోడ్లు నిర్మాణం చేపడతామని తెలిపారు. వీధి దీపాల నిర్వహణను సమగ్రంగా చేపట్టి అవసరమైన చోట కొత్త లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వైద్య కేంద్రాలను కూడా పరిశుభ్రపరుస్తామని తెలిపారు. ప్రజల పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడిపొడి చెత్తను వేరు చేసి కార్మికులకు అందించాలని పిలుపునిచ్చారు.

కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 99 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించి నగరంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య పనులు చేపడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి డివిజన్‌కు 50 మంది కార్మికులను నియమించి ప్రతిరోజు ఐదు డివిజన్లలో పారిశుధ్య పనులు నిర్వహిస్తామని చెప్పారు. డ్రైనేజీలు లేని ప్రాంతాల్లో నిర్మాణం చేయడం, శిథిలావస్థలో ఉన్న డ్రైనేజీలను మ-రమ్మతు చేయడం జరుగుతుందని తెలిపారు. తాగునీటి సరఫరాలో లీకేజీలను గుర్తించి అరికట్టడంపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను మ-రమ్మతు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా 99 రోజుల ప్రగతి ప్రణాళికను ప్రారంభించారని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజా సమస్యలను పరిష్కరించడం ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎంఏ షాహిద్ మసూద్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు భారీ అపర్ణ జితేందర్, సాదవేణీ లావణ్య, పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.




## మహిళల శ్రమ, త్యాగం అభినందనీయం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి, మార్చి 6 (ప్రజాజ్యోతి):**

మహిళల శ్రమ ,త్యాగం, శక్తి అభినందనీయమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి లోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరమండ్ల మానస, మున్సిపల్ కౌన్సిలర్ లు కొట్టే సునీత, వడ్లూరి అనుష, కనుమల్ల రాజశేఖర్, ఒలుగుత్తుల సురేష్, గుర్రం సుజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్ , వైస్ చైర్మన్ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్రె సత్య ప్రసన్నారెడ్డి, మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, సునీత, ప్రతిమ ఫౌండేషన్ ఇంచార్జ్ వంగ గీతారెడ్డి, సఖి కోఆర్డినేటర్ రేణుక, మెప్మా ఆర్పీలు, ఐకెపి సభ్యులు, వివోఏలు, రెవెన్యూ అధికారులు, ఆశా వర్కర్ లు, అంగన్వాడి కార్యకర్తలు, బిఎల్ఓలు, పట్టణ ,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ల పైన అసత్య ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

### ఎస్.ఐ. చందుర్తి

**వేములవాడ,మార్చి,6:ప్రజాజ్యోతి.**

శుక్రవారం రోజున చందుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన- ప్రగతి నివేదిక కార్యక్రమం ఉన్నందున నిన్నటి రోజున చందుర్తి గ్రామ ఆరో వార్డు సభ్యులు మర్రి రమేష్ అను వ్యక్తి పలు సోషల్ మీడియా గ్రూపులలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన అన్ని కుల సంఘాల సభ్యులు చందుర్తి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు గురించి గుమి గూడాలని పోస్టులు షేర్ చేయగా అట్టి విషయం తెలుసుకున్న చందుర్తి పోలీసులు ఈరోజు జరిగే కార్యక్రమంలో ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండ, అట్టి కార్యక్రమం సాఫీగా ఏలాంటి అవాంతరాలు జరగకుండా ఉండడానికి అతన్ని కేవలం కౌన్సిలింగ్ కోసం మాత్రమే స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ అనంతరం తిరిగి పంపనైనది.

అంతేగాని ఎవరిని ఎలాంటి అక్రమ అరెస్టులు చేయలేదు. మేము కౌన్సిలింగ్ పిలిచిన వ్యక్తి ఒకరైతే దానికి అదనంగా సంబంధం లేని మరో పదిమంది ఇతర వ్యక్తులు అందరిని అరెస్టు చేసినట్టు పోలీస్ స్టేషన్ ముందు ఫోటోలు దిగి వాటిని పలు సామాజిక మాధ్యమాల్లో వారి యొక్క పబ్లిసిటీ కోసం మరియు పొలిటికల్ మైలేజ్ కోసం స్టేషన్ నేమ్ బోర్డు వచ్చే విధంగా ఫోటోలు దిగి, పోలీస్ స్టేషన్ వేదిక గా పోలీస్ వారిని అవమానించే విధంగా చిత్రికరించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టి వక్రీకరిస్తున్నారు. కావున తదుపరి పోలీస్ స్టేషన్ ను వేదికగా చేసుకొని, పోలీస్ లపై ఏలాంటి అసత్య ప్రచారాలు చేసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును.

## ఎస్పీని మర్యాద పూర్వకంగా కలసిన ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చ్ 6 (ప్రజాజ్యోతి):**

ఈరోజు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మర్యాదపూర్వకంగా కలసిన ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.





## నామాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**ముస్తాబాద్, మార్చి 6 (ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా ఎగ్జామ్ ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గౌరవ మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కే.టి. రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో ఈ ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడేపు అనిల్ కుమార్, తాడేపు సురేష్, ఆకారం బాలచంద్రం, గున్నాల రాజు, నిమ్మ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో పాల్గొన్న ప్రజలుకు ధన్యవాదములు

### కౌన్సిలర్ మామిండ్ల.అమర్ష

**వేములవాడ,మార్చి,6:ప్రజాజ్యోతి.**



వేములవాడపట్టణంలోని26వార్డులో శుక్రవారం రోజున ఉదయం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞకు విచ్చేసిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వార్డుప్ర జలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన, వార్డ్, కౌన్సిలర్, అమర్షలక్ష్మిరాజం.ఈ సందర్భంగా అమర్శ మాట్లాడుచు, మన వార్డ్ అభివృద్ధికొరకుపార్టీలకుఅతీతంగా, మీరు ఈరోజు వచ్చినట్లుగానే ఎప్పుడు రావాలి అని అన్నారు. మనకు మొట్టమొదటికార్యక్రమం లో, మీరు అందరు పాలుగోనడం సంతోషంగా ఉంది, మనవార్డ్ అభివృద్ధికొరకు, మీవెంటనేనుఎల్లవేళలాఉంటాను.మీరు,నేను,వేరుకాదు,వార్డ్,లోఎలాంటిసమస్యలుఉన్న,మనంపరిష్కరించుకొందాంమీరునాకన్నాపెద్దవారు,నాకుఏమైనాసలహాలుఇవ్వండి.కలిసిఏపనులుఉన్నమునిసిపల్కౌన్సిల్,సమావేశంలోచర్చించిపరిష్కరిస్తాను.వార్డ్ ప్రగతికొరకువార్డ్ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు..

ఈకార్యక్రమంలో,వార్డ్,మహిళాలు,అధికారులు,వార్డులోనినాయకులు,వ ూమిండ్ల.లక్ష్మిరాజం,పొంచెట్టి. శంకర్ పటేల్,తదితరులు పాలుగోన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండెపోటుతో మృతి

**పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

ముత్తారం,మార్చి 6 (ప్రజా జ్యోతి) మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ముత్తారం గ్రామ మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య (చిన్న రాజయ్య) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఐటి,పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, చొప్పరి సదానందం మల్యాల రాజయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా చొప్పరి సదానందం మాట్లాడుతూ మల్యాల రాజయ్య కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలు చేసిన సీనియర్ నాయకుడని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆర్థిక చేయూత: ప్రణవ్



**వీణవంక, మార్చ్ 7 ( ప్రజా జ్యోతి )**

నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదల జీవితాల్లో ఆనందంతో పాటు ఆర్థిక భరోసా కూడా కలుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వోడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం వీణవంక మండలం కనపర్తి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రణవ్‌కు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్రణవ్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే నియోజకవర్గంలో 35 నూతన ఇళ్ల నిర్మాణాలకు ప్రోసీడింగ్స్ జారీ చేయడంతో పాటు మొదటి, రెండో, చివరి విడత బిల్లులు కూడా అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారని చెప్పారు. దానికి అనుగుణంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇళ్లను మంజూరు చేస్తామని ప్రణవ్ స్పష్టం చేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్లతో పాటు గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. అర్హులైన నిరుపేదలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇండ్లను మంజూరు చేసాం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర మార్చ్ 06: (ప్రజా జ్యోతి)**

చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు పెద్ది సత్తవ్వ మల్లేశం దంపుతుల గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు సత్తావ్వ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదల సొంటింటి కలను నిజం





చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**గంభీరావుపేట మార్చి 6 (ప్రజా జ్యోతి):**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రణాళిక సందర్భంగా కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మొదటి రోజు లో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో కళాశాల ఆవరణంలో ఉన్న చెత్త మొక్కలను, పిచ్చి మొక్కలను వెరీ పారేశారు. తదనంతరం పరిసరాలను శుభ్రం చేసి,మొక్కలను నాటడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని విద్యార్థుల చేత ప్రిన్సిపాల్ ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కళాశాలలో సి సి ఈ వారి ఆదేశానుసారంగా ప్రిన్సిపల్ గారు కళాశాలలో ఆవరణ పరిశుభ్రత కు మరియు ఫర్నిచర్,ఎలక్ట్రిసిటీ రిపేర్, ఈ వేస్టేజ్, మరియు ఓల్డ్ ఫైల్స్ నిర్మూలన,మొదలగు అంశాలపై వివిధ కమిటీలను కళాశాల వైస్ ప్రిన్సిపల్,మరియు ఐ క్యు ఏసి పన్ను కోఆర్డినేటర్ గార్ల సమక్షంలో వివిధ కమిటీలను అధ్యాపకులకు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్పిఓ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్నారు.

## బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చ్ 6 (ప్రజాజ్యోతి)**

బహుజన సమాజ్ పార్టీ జోనల్ అండ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ ముఖ్య అతిథులు మరియు కోఆర్డినేటర్ జనరల్ చీఫ్ కోఆర్డినేటర్ నిషమ్ రామచంద్ర జిల్లా అధ్యక్షులు కోమటాక్షం వారి ఆధ్వర్యంలో మార్చు 15 తారీకు నాడు నిర్వహించబోయే రామ్ చరణ్ జయంతి





సందర్భంగా నాలుగు జిల్లాలకు సంబంధించి జోనల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మహేష్ నాయకులు ఎడ్ల అరుణ్ కుమార్ కొమ్మట వేణు కనకయ్య కారంపురి లహరి




## నాగారం జెడ్‌పిహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**కోనరావుపేట: మార్చి.06(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని ఉన్నత చదువులు కొనసాగించి మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు క్రమశిక్షణ కష్టపడి చదివే అలవాటు ఉంటే జీవితంలో మంచి విజయాలు సాధించవచ్చని సూచించారు విద్యార్థులు కూడా తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ అప్పల నాగభూషణం చేతుల మీదుగా విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డు సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# స్వచ్ఛ గ్రామమే లక్ష్యంగా ప్రతిజ్ఞ

గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్,



ఎండపల్లి, మార్చి 06,ప్రజా జ్యోతి :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా స్వచ్ఛ గ్రామమే లక్ష్యంగా ముందడుగు వేయుటకు పంచాయతీ పాలకవర్గం ప్రజలు ప్రతిజ్ఞ చేశారు,మండలంలోని గుల్లకోట గ్రామంలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మొదటి వారంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత ,పై గ్రామ పాలకవర్గం ప్రజలతో మొదట ప్రతిజ్ఞ చేయడం జరిగింది,అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణ లో చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేయించడం,స్వచ్ఛ గ్రామమే లక్ష్యంగా సహకరించాలని ప్రజలకు తగు సూచనలు చేస్తూ వారిని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,ఉపసర్పంచ్ అరిగేల జయవ్వ రవి,వార్డు సభ్యులు రామగిరి రజిత,పాలకుర్తి తిరుపతి గౌడ్, చేనెల్ల వేణు, ఓరగంటి నగేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యం గౌడ్,గోనె సంతోష్ గౌడ్ ,మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు సీమంతలు

కొనరావుపేట: మార్చి.06(ప్రజాజ్యోతి)



కోనరావుపేట మండలం కనగర్తిలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం చిన్నారులకు అక్షర అభ్యాసం అన్న ప్రసన్న నిర్వహించారు మరియు సహాయక కమిటీలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి సరైన ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల స్వామిదాసు, ఉప సర్పంచ్ శేఖర్, అంగన్వాడీ టీచర్స్ మధుర, శోభ, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

హుజురాబాద్, మార్చి 06, ప్రజా జ్యోతి :

ఎలుకతుర్తి మండలం పెంచికలపేట గ్రామ శివారులోని సువర్ణ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకకు మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన గన్న బోయిన సుకన్య- శ్రీకర్ ల కుమార్తె, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం హరిబాబు సోదరి గన్నబోయిన చామంతి వివాహం హుజురాబాద్ పట్టణానికి చెందిన మోటపోతుల సాంబలక్ష్మి- రమేష్ ల కుమారుడు మోటాపోతుల విక్రం తో జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఒడితల ప్రణవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# కల్లెడలో దళితుడిపై కక్ష..?

- 45 ఏళ్ల నివాసం కూల్చివేత
- ఇన్నాళ్ళు లేని అభ్యంతరం ఎప్పుడెందుకు..?
- అగ్రవర్ణాల ఒత్తిడికే చర్యలా..
- నాది కూల్చారు మిగతావి ఎందుకు వదిలారు?
- న్యాయం చేయాలంటూ నర్సయ్య ఆవేదన

జగిత్యాల రూరల్, మార్చి 06,(ప్రజాజ్యోతి):





జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన నివాసాన్ని కూల్చివేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గాలిపెల్లి నర్సయ్య,గాలిపెల్లి హన్మయ్య ఇద్దరు అన్నదమ్ములు సుమారు 45 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద నివాస స్థలాన్ని వారికి కేటాయించినట్లు తెలిపారు. అప్పటి నుంచి అదే స్థలంలో రేకుల షెడ్డును నిర్మించుకుని నివసిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలోని కొందరు వ్యక్తుల ఫిర్యాదుల నేపథ్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గురువారం అక్కడికి చేరుకుని షెడ్డును కూల్చివేశారని చెప్పారు. ఇన్నేళ్లుగా ఇక్కడే ఉంటున్నామని మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోలేదని ఆయన కన్నీటిపర్యంతమయ్యారు.

### ఇన్నాళ్ళు లేని అభ్యంతరం ఎప్పుడెందుకు..?

"నలభై ఐదు ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.ఇంతకాలం ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. ఇప్పుడు కొందరి కక్షసాధింపుతో నా ఇల్లును కూల్చివేశారు.

### అగ్రవర్ణాల ఒత్తిడికే చర్యలా..?

అగ్రవర్ణాల ఒత్తిడికే అధికారులు తలొగ్గి నా కుటుంబాన్ని రోడ్డున పడేశారు" అని నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

### "నాది కూల్చారు మిగతావి ఎందుకు వదిలారు?"

"గ్రామంలో ఇంకా ఎన్నో నిర్మాణాలు ఉన్నప్పటికీ నా ఇంటినే లక్ష్యంగా చేసుకుని కూల్చివేశారు. న్యాయం చేయాలంటే అందరికీ ఒకే విధంగా చట్టం అమలు చేయాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘటన వెనుక ఉన్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తనకు న్యాయం చేయాలని, తిరిగి నివాసం ఏర్పాటు చేసుకునేలా సహాయం చేయాలని నర్సయ్య విజ్ఞప్తి చేశారు.

# మల్లాపూర్ మండలంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

మల్లాపూర్ మండలం( మార్చి06) ( ప్రజా జ్యోతి)



మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మే-రకు గ్రామ సర్పంచులు పాలక మండలి అధికారులు ప్రజాప్రతినిధులు అందరు కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ పలు అభివృద్ధి గురించి మాట్లాడుతూ చర్చించడం జరిగింది . ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ ఆఫీసుల్లో చెత్తను శుభ్రం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, గడ్డం సోమారెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్,, మరిపెల్లి మల్లయ్య, పుంద్ర శ్రీనివాసరెడ్డి, మల్లాపూర్ పాలకమండలి ఆఫీసర్లు అందరు పాల్గొన్నారు.

# కొత్తపేటలో శ్రమదానం నిర్వహించిన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి

**గ్రామాన్ని సందర్శించి పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించిన ఎంపిడిఓ కృపాకర్,**

ఎండపల్లి,మార్చి 06 ప్రజా జ్యోతి,





తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన,ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా మండలంలోని కొత్తపేటలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన శ్రమదాన కార్యక్రమానికి ఎండపల్లి ఎంపీడీవో కృపాకర్ గ్రామాన్ని సందర్శించి పరిశుభ్రత కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు, అలాగే రైతు వేదిక డిపెప్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో సందర్శించి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి,అంగన్వాడీ టీచర్స్, ఉపాధి హామీ సహాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విశ్వశాంతిలో వీడ్కోలు సంబరాలు

రాయికల్, మార్చి 06 (ప్రజా జ్యోతి)

రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో 10 క్లాస్ విద్యార్థులకు 9 క్లాస్ విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థినీవిద్యార్థులందరూ పదవ తరగతి విద్యార్థులందరికీ వివిధ రకాలైన కనువిందు చేసే ఆటల పోటీలు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు తమతో ఉన్న మెమోరీస్ మరియు అనుభవాల గురించి ఒక్కొక్కరిగా మాట్లాడి చాలా ఎమోషన్ అయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈ రోజు మన పాఠశాలకు ఒక మధురమైన, అదే సమయంలో కొంచెం బాధాకరమైన రోజు. ఈ పాఠశాల ఆవరణలో ఎన్నో జ్ఞాపకాలను, అనుబంధాలను పెనవేసుకున్న మన విద్యార్థులు ఇక్కడి నుండి కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్నారు. నా ప్రియమైన విద్యార్థులారా, మీరు మొదటి తరగతిలో అడుగుపెట్టినప్పటి నుండి, ఈ రోజు బయటకు వెళ్లే వరకు మీ ఎదుగుదలను చూడటం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఇక్కడ మీరు నేర్చుకున్న క్రమశిక్షణ, విద్య మరియు నైతిక విలువలు మీ భవిష్యత్తుకు పునాదులు. జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. కానీ, ఈ పాఠశాల మీకు నేర్పిన పాఠాలు మిమ్మల్ని ముందుకు నడిపిస్తాయి. మీరు అనుకున్న లక్ష్యాలను తప్పకుండా చేరుకుంటారని ఆశిస్తూ,మీరు ఎక్కడికి వెళ్ళినా, ఏం చేసినా మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఉన్నత భవిష్యత్తుకు నా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,అప్సర్ ,వెంకటేష్ ,రజిత, సంజన,మంజుల , స్రవంతి ,కవిత ,అనూష, నిహారిక తదితరులు పాల్గొన్నారు

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి





**ఆర్థిక అభివృద్ధి సాధనలో మహిళలను భాగస్వామ్యం చేయడమే అలీప్ లక్ష్యం,**

ఎండపల్లి, మార్చి 06, ప్రజా జ్యోతి

మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారాలని అలీపు ప్రాజెక్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు, మండలంలోని ముంజంపల్లి గ్రామంలో పాఠశాల ఆవరణలో మహిళలు మహిళా సంఘాలతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో అలీపు ప్రాజెక్టు ప్రతినిధులు హాజరై సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆలిప్( ది అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్యూనర్ ఆఫ్ ఇండియా,ర్యాంప్ (ర్యాంపు )రైజింగ్, యాక్సిడెంట్ ఎంఎస్ఎంఈ పర్ఫార్మెన్స్ )పథకంలో భాగంగా, స్వయం సహాయక బృందాల మహిళలను మహిళల నేతృత్వంలో ఉన్న ఐదు వందల అంకుర సంస్థ (స్టార్టప్) ల అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో పని చేస్తోంది. ఈ మహిళలను ఎమ్ఎస్ఎమ్ఎల పరిధిలోకి తీసుకురావడం ద్వారా ఈ పురోగతి సాధించాలనేది అలీప్ లక్ష్యం.ఇందులో భాగంగా అలీప్ మహిళలకు, వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి పరిశ్రమ నిర్వహణ,వ్యాపార ఉత్పత్తుల మార్కెటింగ్ మెళకువలు,నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ హెచ్ జి మహిళల కోసం,అంకుర సంస్థల కోసం ఉచితంగా నిర్వహిస్తుంది. శిక్షణ అనంతరం,ఈ మహిళలు తమ స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడానికి అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అమలు చేసే పథకాలను అందుబాటులోకి తేవడంలో కూడా సహాయపడుతుంది. అంతేకాకుండా వారు పరిశ్రమల రంగంలో సుస్థిరత సాధించే వరకు, పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునే వరకు వారికి ప్రోత్సహం కల్పిస్తూ, తగిన మద్దతునిస్తుంది.అలీప్ ర్యాంప్ ప్రాజెక్టు ద్వారా విస్తృతమైన జాతీయ లక్ష్యాలను ప్రోత్సహిస్తోంది. పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ కల్పన, ఆర్థిక వృద్ధి సాధనలో మహిళలను భాగస్వాములను చేయాలనేదే అలీప్ లక్ష్యంమని పేర్కొన్నారు, అనంతరం గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ మహిళలు, అలీప్ , ర్యాంపు, ప్రభుత్వ ప్రోత్సాహంతో వ్యాపారవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆశిస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో అలీప్ అధ్యక్షురాలు కే రమాదేవి, ప్రాజెక్టు అధికారి ఎండి కాసిం, ఎంఎస్ ఎంఈ కౌన్సిలర్ కే విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి లింగారెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు





## జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు పంపిణీ చేసిన కోమల్ల జలందర్

గొల్లపెల్లి మర్చి 06 ప్రజాజ్యోతి

మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న జడ్పీహెచ్ఎస్ (బాయ్స్&గర్ల్స్) విద్యార్థులకు పరీక్ష పాడ్స్ పెన్నులు పంపిణీ చేసిన ముదిరాజ్ మండల అధ్యక్షుడు కోమల్ల జలందర్ ఈ సందర్భంగా జలందర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జి స్కిల్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థ యజమాని ముంజంపల్లి రమేష్ వార్డు మెంబెర్ సంగేమ్ కళ్యాణ్ కుమార్ ఐతరవేని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







## శ్రమదానంతో స్వచ్ఛత బాట.. ప్రజా క్షేత్రంలో ప్రజాప్రతినిధులు!

**స్వచ్ఛ గ్రామమే లక్ష్యంబీర్ పూర్ మండలంలో ప్రజా పాలన ర్యాలీలు!**
**ప్రజా పాలనలో భాగస్వాములవుదాం..**
**గ్రామాలను ప్రగతి పథంలో నడిపిద్దాం!**
**జన జాతరలా ప్రగతి ప్రణాళిక.. అధికారుల శ్రమదానం అద్భుతం!**

బీర్ పూర్, మార్చి 06(ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రంతో పాటు వివిధగ్రామాల్లో శుక్రవారం సందడి నెలకొంది. గ్రామ సర్పంచ్‌ల నేతృత్వంలో ఆయా గ్రామాల్లో భారీ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు స్వయంగా శ్రమదానం చేసి ప్రజల్లో స్ఫూర్తి నింపారు.

ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి , మండల పరిషత్ అధికారి , ఏపీఎం , సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు. అభివృద్ధి పనుల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా అభినందించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత ర్యాలీలు

**బుగ్గారం, సిరికొండ గ్రామాల్లో ప్రజలకు అవగాహన**



బుగ్గారం మార్చ్ 06(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుగ్గారం మండలంలోని బుగ్గారం, సిరికొండ గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బుగ్గారం గ్రామంలో సర్పంచ్ నక్క రాజవ్వ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అనవసర చెత్తను తొలగించి పరిశుభ్రత పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, వృధా నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని సిరికొండ గ్రామంలో సర్పంచ్ పంచిత ధర్మరాజు అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి పరిశుభ్రత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని సర్పంచ్ కోరారు. పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

కార్యక్రమం అనంతరం ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పరిసరాల్లో పరిశుభ్రత పనులు చేపట్టి చెత్తను తొలగించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ జి. సునీత, ఎంపీడీఓ సుమంత్, ఉప సర్పంచ్‌లు జంగ లావణ్య శ్రీనివాస్ గజ్జెల విజయ్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎమ్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చీర్లవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం

తంగళ్ళపల్లి మార్చి 6(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు నూతన గృహప్రవేశనికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెన్ జెకె టోని మాట్లాడుతూ పేదోళ్ల ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు అని అన్నారు. గూడు లేని నిరుపేదలకు స్వంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ప్రతి ఒక్క అర్హులకు విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నట్లు తెలిపిన ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక రాజు,ఎంపీడీఓ లక్ష్మినారాయణ,హోసింగ్ ఏఈ హమీద్,ప్యాక్స్ డైరెక్టర్ కొండయ్య,జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు జలంధర్ రెడ్డి,సుద్దాల శ్రీనివాస్,నలువల రాజిరెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా శివకళ్యాణం

వేములవాడ, మార్చి,6: ప్రజాజ్యోతి.



వేములవాడ, పట్టణంలో, శుక్రవారంరోజున, అశేషాభక్తజనుల నడుమ కన్నుల పండుగగా శ్రీపార్వతి రాజారాజేశ్వర స్వామి, కల్యా ణం జరిగింది. ఈకార్యక్రమంలో వేములవాడ, ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్, ఆది. శ్రీనివాస్, మరియుమునిసిపల్ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు, చైర్మన్, పుల్కమ్. రాజు, వైస్,చైర్మన్, నరాల. శేఖర్, కౌన్సిలర్‌లు సమర్పిచ్చినారు.స్వామి వారి కల్యాణముకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు, ఆలయ వసతి గదులు, లాడ్జిలు, నిండి పోవడం తో భక్తులు గుడి చెరువుపార్కింగ్ ప్రాంగణం, ఖాళీస్థలంలు, నిండిపోయాయి, రాజన్న నామస్మరణతో మార–ుమొగుచున్నాయి.

# 99 రోజుల కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం సిద్ధం

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి 6:

ప్రభుత్వం చేపట్టనున్న 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.

శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం హాల్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 99 రోజుల కార్యక్రమం సన్నాహక సమావేశంలో పెద్దపల్లి జిల్లా తరపున కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 99 రోజుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ప్రతి శాఖ అధికారికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు.

గ్రామాల్లో సర్పంచ్‌లు, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి 99 రోజుల కార్యక్రమంలో పూర్తి స్థాయిలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమం పూర్తయ్యే సరికి ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించేలా జిల్లాలో కార్యాచరణ రూపొందించామని వెల్లడించారు. ప్రభుత్వ లక్ష్యాల సాధన దిశగా మంత్రుల సూచనలు, ఆదేశాల మేరకు జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి. వేణు, జే. అరుణశ్రీతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషణ.. యువకుడిపై దాడి

### నలుగురిపై హత్యాయత్నం కేసు నమోదు

బుగ్గారం, మార్చి 06(ప్రజాజ్యోతి) :

బుగ్గారం మండలంలోని చిన్నపూర్ గ్రామంలో కులం పేరుతో దూషించి యువకుడిపై దాడి చేసిన ఘటనపై బుగ్గారం పోలీసులు నలుగురిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం చిన్నపూర్ గ్రామానికి చెందిన ధమ్మ తిరుపతిని అదే గ్రామానికి చెందిన గట్టు గంగారాం చిన్నపూర్ బస్ స్టాండ్ వద్ద కులం పేరుతో దూషిస్తూ చేతులతో దాడి చేశాడు.

ఈ ఘటన అనంతరం తిరుపతి తన ఇంటికి వెళ్తుండగా గంగారాం అతనిపై మరింత దాడి చేయాలనే ఉద్దేశంతో తన తమ్ముడు గట్టు గంగాధర్, కుమారుడు గట్టు గణేష్, బంధువు గట్టు శ్రవణ్‌కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని తెలియజేసి తిరుపతిని చంపాలని ప్రేరేపించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఆ ప్రణాళిక ప్రకారం నలుగురు కలిసి తిరుపతిని వెతికి పట్టుకుని చేతులతో, చెప్పులతో తల, చేతులు, కాళ్లపై దాడి చేయగా అతనికి గాయాలయ్యాయి. స్థానికులు అడ్డుకోవడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. గాయపడిన తిరుపతిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు బుగ్గారం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 22/2026గా కేసు నమోదు చేశారు. భారత న్యాయ సంహిత చట్టంలోని 115(2), 118(1), 292, 351(2) ఆర్/డబ్ల్యూ 3(5) సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నివారణ చట్టంలోని 3(1)(ఆర్)(ఎస్), 3(2)(వి ఏ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో నిందితులు తిరుపతిపై హత్యాయత్నానికి పాల్పడినట్లు తేలడంతో అదనంగా భారత న్యాయ సహిత చట్టంలోని 109(1) సెక్షన్‌ను కూడా చేర్చినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. రామ్ నరసింహ రెడ్డి తెలిపారు.

# పాత మెడికల్ పరికరాల కొనుగోలుకు కొటేషన్లు ఆహ్వానం



పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి 6:

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పనికిరాని పాత మెడికల్ పరికరాల విక్రయానికి సంబంధించి ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు కొటేషన్లు సమర్పించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు.

శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా ఆసుపత్రిలో ఉన్న పాత మెడికల్ ఎక్విప్మెంట్‌ను విక్రయించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సీల్డ్ కొటేషన్లు ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు సమర్పించవచ్చని తెలిపారు. అందిన కొటేషన్లను మార్చి 13న మెడికల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఓపెన్ చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గలవారు పూర్తి వివరాలను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో పని దినాల్లో తెలుసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 8499061999, 9492457809 నంబర్లను సంప్రదించాలని సూపరింటెండెంట్ సూచించారు.

# ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

కాల్వ శ్రీరాంపూర్ మార్చి 6 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కూనారం గ్రామంలో గల. లక్ష్మీనరసింహస్వామి. ఆలయంలో .శుక్రవారం రోజున .ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి.కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని. శుక్రవారం రోజున. ఘనంగా నిర్వహించారు.అనంతరం గీట్లసుధాకర్ రెడ్డి .ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని .నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంథని రాజయ్య.మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి. మాజీ ఎంపీపీ నూనెటి సంపత్. మాజీ సర్పంచ్ డొంకెన మొగిలి. మాజీ ఎంపిటిసి రమాదేవి. రాజమల్లు. సింగిల్ విండో మాజీ చైర్మన్ కొట్టే సమ్మయ్య. కుంభం రాజు. గ్రామస్తులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు .పురోహితులు సందీప్. అంబారి శర్మలు.ప్రత్యేక పూజలు చేపట్టారు.





# మంగేలలో పుష్కర ఘాట్, రోడ్డు సౌకర్యం కల్పించాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వినతి

బీర్ పూర్, మార్చి 06(ప్రజా జ్యోతి):

బీర్ పూర్ మండలం మంగేల గ్రామంలో గోదావరి పుష్కరాల నిమిత్తం ఘాట్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామం నుండి నది వరకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగేల గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసంలో (ఎమ్మెల్యే క్వార్టర్స్) కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. పుష్కరాల సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, సర్పంచ్ బనక సతీష్, ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం, వార్డు మెంబర్లు చుంచు మల్లేశం, బసనవేణి రాజన్న, పసే రాజేశ్వరి, గురునాథం మల్లేశం పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీటీసీ లస్మయ్య, మాజీ సర్పంచ్ శంకర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బూస మల్లేశం, గురునాథం రాజన్న, రాయమల్లు, నారాయణ, గంగాధర్, నగేష్, రాపెల్లి రాజన్న, శ్రీనివాస్, లక్ష్మణ్, దుంపేట సతీష్, గణేష్, రవీందర్ రావు, కిష్టయ్య తదితరులు ఈ విన్నపంలో భాగస్వాములయ్యారు.



# కొడిమ్యాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం

### 99 రోజుల కార్యాచరణకు శ్రీకారం
### ర్యాలీ, ప్రతిజ్ఞతో కార్యక్రమం ఆరంభం

కొడిమ్యాల, మార్చి 06,(ప్రజాజ్యోతి):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను శుక్రవారం మండలంలోని గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మసీదు నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీలో ప్రతిజ్ఞ చేయించి ప్రణాళిక ఉద్దేశ్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత పనులు చేపట్టారు. ఎంపీడీఓ స్వరూప,ఎంపీఓ భగవాన్ రెడ్డి, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, మహిళలు,ఏయంసి వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

## వైద్యాధికారి, డాక్టర్ పి,లవ కుమార్

ఎండపల్లి, మార్చి 06 ప్రజా జ్యోతి





ప్రత్యేక వైద్య శిబిరానికి ప్రజల నుండి అనిల్ హేస్పందన లభించిందని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పిలవకుమార్ తెలిపారు,ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమం లో బాగంగా మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రత్యేక వైద్యుల చే శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి అలాగే సర్పంచ్ దర్శనాల నరేష్ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు, ఈ ప్రత్యేక వైద్య శిబిరానికి,డా.జావీద్ అలీ జనరల్ మెడిసిన్ డా.రూహి మంజూర్ గైనకాలజిస్ట్ డా. లావణ్య,దంత వైద్యులు డాక్టర్ సాయి కిరణ్ పిల్లల వైద్యుడు,డాక్టర్ వికాష్ ఆర్థోపెడిషియన్,డా.నేహా తబస్సుమ్ ,నేత్ర వైద్య నిపుణుడు పాల్గొని వైద్య సేవలు సేవలుఅందించారు.కాగా ప్రత్యేక వైద్య శిబిరానికి అనూహ స్పందన వచ్చి, శిబిరానికి సుమారుగా వచ్చిన 259 మందిని పరీక్షించడం రక్త పరీక్షలు మొదలైన పరీక్షలు చేసి, మందులు పంపిణి చేస్తూ,ఇతర ఆరోగ్య సమస్యల పైనా అవగాహన కల్పించడం జరిగింది.అలాగే మెరుగైన వైద్యం కోసం 27 మంది జిఎంసి కి రిఫరల్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వైద్యా అధికారి డాక్టర్. పి లవ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఉప సర్పంచ్ ,పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్ సూపర్‌వైజర్ వివి రమణవల్లి మనోరమ సరోజన ,విజయ స్టాఫ్ నర్సులు.మహ్మద్ నజియా ,చంద్రశేఖర్ ఫార్మసిస్ట్ , శ్రీనివాస్ హెల్త్ అసిస్టెంట్,ఆశా వర్కర్లు ఆసుపత్రి,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడికి ప్రజాజ్యోతి క్యాలెండర్, డైరీ అందజేత

జగిత్యాల రూరల్, మార్చి6,(ప్రజాజ్యోతి)



జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులను ప్రజాజ్యోతి దినపత్రిక బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా వారికి 2026 నూతన సంవత్సర ప్రజాజ్యోతి క్యాలెండర్ మరియు డైరీని అందజేశారు. జిల్లాలోని సర్పంచులందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఫోరమ్ అధ్యక్షుడికి పత్రిక తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని ప్రోత్సహించడంలో ప్రజాజ్యోతి పత్రిక అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు,ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ,జగిత్యాల రూరల్ రిపోర్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు..

# పుట్టగొడుగుల పెంపకంపై ప్రత్యేక శిక్షణ

తంగళ్ళపల్లి మార్చి 6(ప్రజా జ్యోతి)



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో వివిధ రకాల పుట్టగొడుగుల పెంపకంకై ఉపయోగించే స్పాన్ తయారి,బెడ్స్ తయారి విధానం క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. కె.బి సునీత దేవి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం యువతకు, మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తుందని మరియు రైతులు వ్యవసాయంతో పాటు పుట్టగొడుగుల పెంపకం ద్వారా అదనపు ఆదాయం అర్జించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా డా.డి.అశ్విని, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్లాంట్ పాథాలజీ మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు. డా. సిహెచ్. యశస్విని,అసిస్టెంట్ ప్రొఫెసర్,డిపార్ట్మెంట్ ఆఫ్ ప్లాంట్ పథాలజీ పుట్టగొడుగుల పెంపకం వల్ల వచ్చే లాభాలు మరియు అవకాశాల గురించి మాట్లాడారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో ఎ ఈ ఎల్ పి విద్యార్థులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఎన్‌హెచ్563 విస్తరణ బాధితులతో అదనపు కలెక్టర్ భేటీ

## పూడూర్‌లో నిర్వాసితుల సమస్యలపై వివరాల సేకరణ



కొడిమ్యాల,మార్చి 06,(ప్రజాజ్యోతి):

జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. మండలంలోని పూడూర్ గ్రామంలో ఎన్‌హెచ్563 జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను తెలుసుకునేందుకు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి వారి సమస్యలు, పరిహారం అంశాలపై వివరాలు సేకరించారు. భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్, సర్పంచ్ కదారి మల్లేశం, ఉపసర్పంచ్ ఎడమలపల్లి సంతోష్ కుమార్, జీపీఓ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికకు శ్రీకారం

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...:

## జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు, తాటిపల్లి సర్పంచ్ బోలిశెట్టి గంగారెడ్డి...

జగిత్యాల రూరల్, మార్చి6(ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ మండలం లోని తాటిపల్లి గ్రామంలో సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రారంభ కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ అభివృద్ధి కి చేపట్టవలసిన చర్యలపై చర్చించారు, ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రాబోయే 99 రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులపై సర్పంచ్ గంగారెడ్డి దిశానిర్దేశం చేశారు.ఇతర సమస్యల పైనచర్చించారు,అనంతరం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మాధురి, వార్డ్ సభ్యులు, రాజ్ కుమార్, సౌమ్య,లక్ష్మి పంచాయతీ కార్యదర్శి ఉమే హుమేరా, మహిళా సంఘ అధ్యక్షులు నర్సక్క, లక్ష్మి, అనూష, ఎ. ఎన్. ఎం శ్రీ శైల, అంగన్వాడీ టీచర్ భాగ్య, వి ఓ ఎ. హారిక, సురేష్, ఆశ వర్కర్స్. హేమ లత, లత, జల, కారోబార్ కిరణ్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఖమ్మం పల్లి గ్రామపంచాయతీని సందర్శించిన డిఎల్‌పిఓ ఎంపీడీవో..

**ముత్తారం మార్చి 06 ప్రజా జ్యోతి**

మండలంలోని ఖమ్మం పల్లి గ్రామపంచాయతీ నీ మంథని డి ఎల్ పి ఓ. కొమురయ్య ఎంపీడీవో సురేష్ , మరియు ఎంపీ ఓ. పవన్ కుమార్ తో కలిసి సందర్శించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన డెవలప్ కార్యక్రమాలపై సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య వార్డు మెంబర్లకు కార్యక్రమాలపై అవగాహన చేశారు. ఇందులో బాగంగా ప్రజపాలన 99రోజుల ప్రగతి ప్రణాళిక పై చర్చించడం రోజువారీ కార్యక్రమాల గురించి అవగాహన చేశారు. గ్రామం లో పారిశుద్య కార్యక్రమాలు, రికార్డుల నిర్వహించడం, పరిపాలన కార్యక్రమాలపై సవివరంగా తెలియజేడం జరిగింది మరియు ఎంపీ డబ్ల్యూ వర్కర్స్ తో గ్రామం పారిశుద్యం పైన అవగాహనా కల్పించారు అనంతరం గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ నెంబర్లు కలిసి అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య ఉపసర్పంచ్,సతీష్ , వార్డ్ నెంబర్లు ప్రజలు పాల్గొన్నారు





# పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ

## చూపిస్తున్న సర్పంచ్ సుధాటి రావు.

## గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలి..

**ముత్తారం, మార్చి06 (ప్రజా జ్యోతి)**

ముత్తారం గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్‌రావు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు సిబ్బందితో కలిసి శుక్రవారం రోజు స్వచ్ఛత కార్యక్రమాలను చేపడుతున్నారు గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు,డ్రైనేజీలు,చెత్త గుంతలను శుభ్రం చేయిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుధాటి రవీందర్‌రావు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేయాలని, గ్రామ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రత పాటిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబెర్స్,పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 6:**

జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు.

ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ఇంటర్ రెండవ సంవత్సరం మ్యాథమెటిక్స్‌బి, జంతు శాస్త్రం, చరిత్ర పరీక్షలు జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించామని పేర్కొన్నారు.

ఈ పరీక్షలకు మొత్తం 3,885 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 3,828 మంది హాజరయ్యారని తెలిపారు. 57 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. దీంతో జిల్లాలో 98 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు.

పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన తెలిపారు.

# రెక్కీ నిర్వహించిన పోలీసులు

**మెట్‌పల్లి, మార్చి 6 (ప్రజా జ్యోతి):**

మెట్‌పల్లి డిపో ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు పట్టుకుని విచారించగా ద్విచక్ర వాహన దొంగతనానికి పాల్పడినట్లు బయటపడిందని ఎస్‌ఐ కిరణ్ కుమార్ తెలిపినారు.

మెట్‌పల్లి డిపో ఏరియాలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. సయ్యద్ నిహాల్ (28), నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలానికి చెందినవాడిగా తెలిపాడు.

విచారణలో అతడు ఈ నెల మార్చి 4న తిరుమల ఆసుపత్రి ముందు పార్క్ చేసి ఉంచిన హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్ టీఎస్ టీఎస్ -01- ఈసీ -5564 ను దొంగిలించినట్లు అంగీకరించాడు. ఆ బైక్‌ను అమ్మివేయాలని, అలాగే మరిన్ని వాహనాలు దొరికితే దొంగిలించాలని ఉద్దేశంతో మెట్‌పల్లికి వచ్చినట్లు చెప్పాడు.

దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఈ సందర్భంగా నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. కిరణ్ కుమార్ తెలిపినారు.






# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ప్రారంభం

**మెట్ పల్లి, మార్చి 6,(ప్రజా జ్యోతి):**

మండలం లోని వేంపేట్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా ప్రారంభించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి పాకాల రాజు, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రాచారి దశకంఠ రాజు, జెల్ల శ్రీనివాస్ యాదవ్,పందిరి లత, మారంపల్లి లత, మగ్గిడి శైలజ, బక్కి సోని లు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మహిళా సంఘాల వి ఓ ఏ లు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ 99 రోజులలో అన్ని రకాల సమస్యల పరిష్కారం దిశగా ముందుకెళ్తామని చెప్పారు.

